# పునర్జన్మ

రచన:
శ్రీ వి. భాస్కర్

నా పేరు అరుణ, M.B.B.S పాసయ్యాను. ప్రస్తుతము ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టరుగా పనిచేయుచున్నాను. నా స్వగ్రామము ఆకివీడు, నా చదువంతా హైదరాబాదులోని విశ్వవిద్యాలయంలో గడచిపోయింది. నేను హైస్కూలు చదువులు చదివేటప్పుడే, నా జీవితం గురించి ఎన్నో కలలు కనేదాన్ని. నా కలలు ఇప్పటివరకు కొన్ని ఫలించాయి, కొన్ని మాత్రం ఫలించలేదు. 'జీవితంలో గొప్పగా చదవాలి, పెద్ద ఉద్యోగము చేయాలి, పది మందిలో మంచిపేరు తెచ్చుకోవాలి. నేను అనుకున్నట్టుగా ఒక డాక్టరును కాగలిగాను. పది మందిలో మంచి పేరూ ఉంది. అయినా వీటిలో పరిపూర్ణ సంతృప్తి చెందలేదు. యవ్వనంలో ఉన్న ప్రతి స్త్రీ ఏమి కోరుకుంటుందో, అదే నేనూ కోరుకున్నాను. నాకో మంచి భర్త లభించాలి. అతడు, నేను చిలకా గోరింకల్లా కాపురం చేయాలి. నన్ను ఎప్పుడూ ప్రేమిస్తూ ఉండాలి. ఎప్పుడూ అతడి ఒడిలో వాలిపోయి ఈ ప్రపంచాన్ని మరచిపోవాలి, ఇద్దరమూ ప్రేమ పక్షులమయి పోవాలి. మా ప్రేమకు హద్దంటూ ఉండకూడదు, కాని ఆశలు నిరాశలయి పోయాయి. నేను M.B.B.S. చదువుతున్నపుడు మా అమ్మ, నాన్న నాకు కొందరు అబ్బాయిలను చూచారు, ఒకరు నా ఆస్తిచూసి ఒప్పుకున్నారు, ఒకరు చదువుచూసి ఒప్పుకున్నారు. కొందరు మా నాన్నగారు ఇస్తానన్న కారు, స్కూటర్‌కు ఆశపడి ఒప్పుకున్నారు, నిజానికి నాకు నచ్చిన వరుడు ఒక్కడూ దొరకలేదు. అందరూ పిచ్చి పిచ్చి గొంతెమ్మ కోరికలు కలవారే తారసిల్లారు. నేనెవరినీ వివాహమాడటానికి ఒప్పుకోలేదు, చదువు పూర్తయేంతవరకు ఎవరినీ వివాహమాడనని మా నాన్నకు చెప్పాను. కాలేజీలో ఎందరో అందమయిన యువకులు నా చుట్టూ పుష్పంచుట్టూ తుమ్మెదల్లా తిరిగారు. వారంతా నా అందం గురించే ప్రాకులాడుతున్నారని, నా అందానికి దాసోహం అంటున్నారని గ్రహించాను. నా మనస్సును అర్థంచేసుకుని నన్ను హృదయపూర్వకంగా ప్రేమించే వాళ్ళు ఏ ఒక్కరూ తారసిల్లలేదు. నాకు జీవితంపైనే విరక్తి పుట్టింది. కొన్ని ప్రేమ జంటలు చూస్తున్నపుడు నా మనస్సు అదోవిధంగా బాధపడేది. నన్ను ఎందరో యువకులు N. T. రామారావులా పోజు పెడ్తూ చూస్తుండేవారు. వాళ్ళను చూస్తేనే ఒక విధమయిన అసహ్యమేసేది. పవిత్రమయిన హృదయంతో, అమాయకపు ప్రేమ చూపులతో నన్ను మయిమరపించేటట్టు ఎవరు చూడలేదు. అంతటి అదృష్టం దేవుడు నా నొసట వ్రాయలేదు. నిరాశతో, నిస్పృహతో కాలం గడచిపోయేది. నా స్నేహితురాండ్రు అందరూ నన్ను తెగపొగడేది 'నీ కేమిటే అందరితో ప్రేమించబడుతున్నావు. ప్రతిరోజూ అందమయిన కుర్రాళ్లు నీ చుట్టూ తిరుగుతారు. మాకా అదృష్టంలేదు.' అనేవాళ్లు. వాళ్ళను చూస్తే జాలివేసేది నాకు–వారు ఇంత పిచ్చిగా ఎందుకు మాట్లాడుతున్నారో తెలియక, 'ఇంతటి చదువుచదివినా ఈ మాత్రం లోకజ్ఞానంలేదే'! అనుకునేదాన్ని.

ఇలాంటి పిచ్చి పిచ్చి ఆలోచనలతో M.B.B.S. పాసయ్యాను. ఫస్ట్‌క్లాస్‌లో వచ్చిన నాకు, త్వరలోనే ఉద్యోగము లభించింది. కొన్ని రోజులు హైదరాబాదులో ప్రాక్టీసు అయిన తరువాత ట్రాన్స్‌ఫర్ చేశారు.

ఇలా రోజులు గడచిపోతున్నాయి:

డాక్టరుగా పేషంట్లను చూడడంతోనే గడచిపోయింది కాలం.

ఒకనాడు ఇంట్లో కూర్చుని ఏదో ఇంగ్లీషు పేపరు చదువుతున్నాను.

మేడం మే ఐ కమిన్! అన్నాడు ఒక వ్యక్తి.

పేపరు ప్రక్కన పెట్టి 'ఎస్. కమిన్' అన్నాను.

అతడు అమాయకంగా భయంభయంగా ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తున్నాడు.

'సిట్ డౌన్ ప్లీస్' అంటూ ప్రక్కన ఉన్న సోఫా చేర్ చూపించాను.

'ఏమిటి? ప్రశ్నించాను అతన్ని చూస్తూ.

అతడు అమాయకంగా భయంభయంగా నా కళ్ళలోకి చూస్తున్నాడే గాని, ఏమీ మాట్లాడడము లేదు.

---

'నువ్వు ఆమెకంటే రెండాకులు ఎక్కువే చదివావు.' నవ్వుతూ అన్నాడు డాక్టర్.' నీ పెళ్లి గురించే చెప్పానని పాపం తెలుసుకోలేకపోయింది. 'ఫోనులో మీరు చెప్పగానే నిర్ఘాంతపోయాను. కాని రెండు నెలల్లో బాగౌతుంది మీరు చెప్పటంతో కొంచెం కుదటపడ్డాను, నా సుజాతను నాకు దక్కించారు మీ మేలు జన్మలో మరచిపోను. సుజాతను చూసివద్దాము రండి. ఇప్పటికే చాలా ఫీలై వుంటుంది.'

సుజాత గదిలోకి అడుగుపెట్టి ఇద్దరూ అలాగే నిలబడిపోయారు. సుజాత తల బల్లమీద వుంది. ఆమె చెయ్యి బల్బులేని హోల్డర్‌లో వుంది. డాక్టర్ స్విచ్ ఆన్ చేశాడు. ఆమె చెయ్యి వచ్చేసింది. గాని ఆమె ప్రాణాలు అనంతవాయువుల్లోనుండి తిరిగి రాలేదు. శేఖర్ చేష్టలుడిగి నిలబడి పోయాడు.

అతను చూపులు నా హృదయంలోకి చొచ్చుకు పోయాయి. నాలో ఏదో వింతయిన అనుభూతి కలిగింది.

అతడు ఎవరూ? ఏమిటి? తెలియకుండానే అతడి చూపులు నా హృదయంలోకి చొచ్చుకు పోయాయంటే నాకే ఆశ్చర్య మేసింది.

'ఏమిటో చెప్పు! భయపడతా వెందుకు? అన్నాను. పేషంటుని అర్థం చేసుకుని.

'మీతో ఒక ముఖ్యమయిన విషయం మాట్లాడాలి' అన్నాడు భయపడుతూ తిన్నగా నన్ను చూస్తూ.

ఎందుకో అతన్ని చూడగానే జాలి వేసింది.

'ఆర్ యూ ఎ సెక్స్ పేషెంట్ ?' అడిగాను అతని పరిస్థితి అర్థం చేసుకుని.

'అవును' అన్నాడు సిగ్గుపడుతూ.

'ఏం పని చేస్తుంటారు?'

'ఇచటనే కాలేజీలో లెక్చరర్ గా పనిచేస్తున్నాను' అన్నాడు. 'వివాహమయిందనుకుంటాను'?

నాలుగు సం॥ల క్రితమే అయింది. వివాహమయిన సంవత్సరానికే నా భార్య కారు ఆక్సిడెంట్ లో మరణించింది సమాధానమిచ్చాడు.

'అన్నట్టూ...మరచిపోయాను, మీ పేరు ?'

విద్యాసాగర్! చెప్పాడు.

మీ హోదాకు తగ్గట్టుంది. అంటూ చిన్నగా నవ్వాను.

నా నవ్వులో నవ్వు కలిపాడు.

'మళ్ళీ వివాహం చేసుకోలేదా?'

చేసుకో దలుచుకోలేదు. అంటూ తలదించుకున్నాడు.

సార్! మీ మనస్సు బాధపెట్టినందుకు క్షమించండి.

మౌనంగా ఉండిపోయాడు:

మీ కేసు ఏమిటో వివరిస్తారా!

'అలాగే!' అంటూ వివరించ సాగాడు.

నాకు ఆడవాళ్ళంటే అధికమయిన ప్రేమ. ఒక విధంగా చెప్పాలంటే అధికమయిన వాంఛ. ప్రతి స్త్రీని అనుభవించాలనే కోరిక ఉంటుంది. కాని అనుభవించలేకపోతున్నాను కారణం? స్త్రీని చూడగానే కామించాలనే కోరిక అధికమయి అంతలోనే చల్లబడిపోతాను' వివరించాడు ఈ విధంగా.

'ఇంతవరకు ఏమయినా మెడిసిన్స్ తీసుకున్నారా!' అడిగాను, అతన్ని జాలిగా చూస్తూ.

ఇంతవరకు చాలా మెడిసిన్స్ వాడాను. కాని లాభం లేకపోయింది నిరాశగా పలికాడు.

'నీ కేసు అర్థమయింది' అంటూ కొన్ని మెడిసిన్స్ వ్రాసిఇచ్చాను. కొన్ని స్వంతంగా తయారుచేసినవిఇచ్చాను

'థాంక్ యూ!' లేచి 'మీ ఫీజు ఎంత? అడిగాడు.

'ఫీజు అడిగానా మిమ్మల్ని!'

అతడికి ఏమి మాట్లాడాలో అర్థంకాక పిచ్చిగా, అమాయకంగా, పవిత్ర హృదయంతో కృతజ్ఞతా భావంతో చూస్తూ ఉండిపోయాడు.

నేను ఇన్నాళ్లుగా కోరుకున్నవి అవే చూపులు. ఇన్నాళ్ళకు నా ఆశలు నెరవేరాయనుకున్నాను కాని అతడు సెక్స్ పేషంటు అని తెలియగానే చిన్నగా నవ్వుకున్నాను.

'మళ్ళీ ఎపుడు రమ్మంటారు?' నన్నే తదేకంగా చూస్తూ అడిగాడు.

'20 రోజుల వరకు వ్రాసి ఇచ్చాను.'

'అలాగే!' అంటూ అతను అమాయకపు చూపులతో నా హృదయాన్ని దోచుకుంటూ వెళ్ళి పోయాడు.

20 రోజుల తర్వాత మళ్ళీ వచ్చాడు.

ఒక మాదిరిగా ఉంటున్నాడు.

మరో 20 రోజుల వరకు కొన్ని మెడిసిన్స్ వ్రాసి ఇచ్చాను.

అతను నన్ను డాక్టరుగా గుర్తించి పవిత్ర హృదయంలో చూస్తున్నాడే గాని, మరో విధంగా చూడడం లేదు.

మరో నెల తర్వాత వచ్చి! డాక్టర్! పూర్తిగా నయమయ్యాను. నాకు పునర్జన్మ నిచ్చారు - దేవుడలా, అంటూ రెండు చేతులెత్తి నమస్కారం చేశాడు.

'మిస్టర్ విద్యాసాగర్! మీరెంత పిచ్చివారండి! నా ధర్మం నేను నెరవేర్చాను.' అంటూ అతడు కళ్ళలోకి చిలిపిగా చూశాను:

అతడు తలదించుకున్నాడు.

'మిస్టర్ విద్యాసాగర్ మిమ్మల్నొక టడగనా!'

తల ఎత్తి చూశాడు.

'నన్ను పెళ్ళి చేసుకోవడానికి ఏమయినా అభ్యంతరమా?'

'డాక్టర్!' అంటూ నా కళ్ళలోకి ఆశ్చర్యంగా చూశాడు.

'ఏమిటి? నేనంటే ఇష్టం లేదా!' అంటూ అతడి కళ్ళలోకి చిలిపిగా చూశాను.

'డాక్టర్ ఇది కలయా! నిజమా!' అంటూ నన్ను పిచ్చిగా చూస్తున్నాడు.

'విద్యాసాగర్ డాక్టర్ అని పిలువకు! అరుణా అని పిలువు.' అంటూ చూపులతో రెచ్చగొట్టింది.

'అరుణా!' అంటూ ఒడిలో వాలిపోయాడు.

ఇప్పటికి నా కలలు నిజమయ్యాయి.

జీవితంలో ఆయనకి నేను ఎలా పునర్జన్మ నిచ్చానో! నాకూ పునర్జన్మను ప్రసాదించాడు.

Edited and Published by A.N. Raghavachar, No. 6-B. Murugesamudali Street, Madras-1
Printed by R. Bakthavachalu Bharathamatha Press, No. 39, Anderson St., Madras-1